**Series #CDBA**

**SET-4**

**प्रश्न-पत्र कोड**
**Q.P. Code** **11**

**रोल नं.**
**Roll No.** | | | | | | | | |

परीक्षार्थी प्रश्न-पत्र कोड को उत्तर-पुस्तिका के मुख-पृष्ठ पर अवश्य लिखें ।
Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన **15** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- **17** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన ప్రశ్నా పత్రం కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నా పత్రంలోని వరుస సంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నా పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నా పత్రం ఉదయం 10.15 ని కు యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నా పత్రాన్ని చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

- Please check that this question paper contains **15** printed pages.
- Please check that this question paper contains **17** questions.
- Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- **Please write down the serial number of the question in the answer-book before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు

# TELUGU

*निर्धारित समय : **3** घण्टे*
*Time allowed : **3** hours*

*अधिकतम अंक : **80***
*Maximum Marks : **80***

**General Instructions :**

1. Question paper is divided in __4__ Sections.
2. It has __17__ questions.
3. Section – A has __1__ question from __1__ to __1__.
4. Section – B has __2__ question from __2__ to __3__.
5. Section – C has __7__ question from __4__ to __10__.
6. Section – D has __7__ question from __11__ to __17__.
7. Attempt questions as per specific instructions.
8. Write Question No. in answer book before attempting it.

సాధారణ సూచనలు :

1. ప్రశ్నపత్రంలో __4__ విభాగాలున్నాయి.
2. ఇందులో __17__ ప్రశ్నాలున్నాయి.
3. విభాగం – A లో __1__ నుండి __1__ వరకు మొత్తం __1__ ప్రశ్నలున్నాయి.
4. విభాగం – B లో __2__ నుండి __3__ వరకు మొత్తం __2__ ప్రశ్నలున్నాయి.
5. విభాగం – C లో __4__ నుండి __10__ వరకు మొత్తం __7__ ప్రశ్నలున్నాయి.
6. విభాగం – D లో __11__ నుండి __17__ వరకు మొత్తం __7__ ప్రశ్నలున్నాయి.
7. ప్రశ్నలను నిర్దేశిత సూచలను అనుసరించి రాయండి.
8. జవాబు రాయడానికి ముందు ప్రశ్న సంఖ్యను రాయండి.

## విభాగము – 'ఎ' (Section – A)

1. కింది గద్యాంశాలను చదివి, ఒక దానికి కింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించి రాయండి. **5 × 2 = 10**

పూర్వం గంగానది తీరాన ఒక పెద్ద జువ్విచెట్టు ఉండేది. ఆచెట్టు తొర్రలో ఒక గుడ్డి గద్ద ఉండేది. దాని పేరు జరద్గవం. అది ముసలితనం వల్ల ఎగరలేక, చెట్టుమీద నుండి ఎక్కడకీ కదిలేది కాదు. చెట్టు మీద ఉన్న మిగిలిన పక్షులు దాని దీనావస్థను చూచి జాలిపడ్డాయి. తాము రోజూ పిల్లల కొరకు సంపాదించి తెచ్చుకొన్న ఆహారంలో కొంచెం ఆ గుడ్డి గద్దకు కూడా పెడుతూ ఉండేవి. "మేము రోజంతా ఆహారం కోసం కష్టపడి తిరుగుతూ, చీకటి పడ్డాక గూటికి వస్తున్నాం. ఆహారం కోసం పిల్లలను వదిలి వెళ్ళాల్సి వస్తుంది. మా పిల్లలకు నువ్వేదిక్కు, వాటిని జాగ్రత్తగా

కాపాడు" అని పక్షులు ముసలి గద్దకు చెప్పాయి. రోజూ పిల్లలతో పాటు, గద్దకు కూడా ఆహారాన్ని తెచ్చి ఇచ్చేవి. ఈ విధంగా గద్ద జీవిస్తూ ఉండేది.

ఒక రోజు ఆ చెట్టు కిందకి దీర్ఘకర్ణం అనే పిల్లి వచ్చింది. చెట్టుమీది గూళ్ళలో ఉన్న పక్షి పిల్లల గోల విని, దానికి నోరూరింది. లేలేత మాంసం దొరికిందని సంబరపడింది. మెల్లమెల్లగా ఆడుగులు వేసుకుంటూ చెట్టు ఎక్కసాగింది. అలా ఎక్కుతున్న పిల్లిని చూసి పక్షి పిల్లలు భయంతో అరిచాయి. ఆ శబ్దానికి గద్ద మేల్కొంది. ఏదో ప్రమాదం ముంచుకు వచ్చిందని గ్రహించింది. "ఎవరక్కడ" అని గంభీరంగా అరచింది. ఆ అరుపుకి పిల్లి భయపడిపోయింది, వణికిపోయింది. గుండెజారినంత పనయ్యింది. చెట్టెక్కినప్పుడు పిల్లి పక్షి పిల్లలను తినాలన్న ధ్యాసలో గద్దను గమనించలేదు. గద్ద దగ్గరగానే ఉంది. తప్పించుకొనే అవకాశమే లేదు. ఏంచేయాలి, ఎలా తప్పించుకోవాలి అని ఆలోచించింది. ఏవో మాయ మాటలు చెప్పి గద్దను నమ్మించి ప్రాణాలు కాపాడుకోవాలనుకొంది.

పిల్లి ధైర్యం తెచ్చుకొని "అయ్యా నమస్కారం" అంది. ఎవరో వచ్చి తనముందు నిలుచున్నారని గ్రహించింది గద్ద. వెంటనే "ఎవరు నువ్వు" అనిప్రశ్నించింది. "నేనొక పిల్లిని, నా పేరు దీర్ఘకర్ణము" అని పిల్లి చెప్పగానే "పిల్లివా ! నీకు ఇక్కడేం పని ? తక్షణం ఇక్కడి నుంచి వెళ్ళిపో ! లేదంటే చంపేస్తాను" అని బెదిరించింది గద్ద. వెంటనే పిల్లి "ముందు నేను చెప్పే మాటలు వినండి తరువాత మీకు తోచినట్టు చేయండి" అని ఇలా చెప్పింది. నేను ఈ గంగలో నిత్యము స్నానం చేస్తూ, మాంసాహారాన్ని మానివేసి "చాంద్రాయాణ వ్రతం" చేస్తున్నాను. ఇక్కడ నీరు తాగడం కోసం వచ్చే పక్షులు మీ గొప్పతనాన్ని గురించి చెప్పుకొంటుండగా ఎన్నోసార్లు విన్నాను. ధర్మ శాస్త్రాలను, వేదవేదాంగాలను అధ్యయనం చేశారని మీ దర్శనం చేసుకొంటే నా పాపాలు పోతాయనే కుతూహలంతో ఇక్కడికి వచ్చాను. మీ వద్ద ధర్మమార్గము తెలుసుకోవాలనే ఆశతో వచ్చాను. వేరొక దురాలోచన లేదు. నన్ను శిష్యునిగా స్వీకరిస్తారనుకున్నాను. కాని మీరు నన్ను చంపుతానంటున్నారే అని బాధపడుతున్నట్లు నటించింది. పిల్లి మాటలకు గద్ద పొంగి పోయింది. పిల్లితో "బాధ పడకు ! అసలు సంగతి ఏమిటంటే ఈ చెట్టుమీద అనేక పక్షిగూళ్ళు ఉన్నాయి. పక్షి పిల్లలంటే పిల్లులకి ఇష్టం కదా ! అందుకే వచ్చావేమోనని అనుమానించాను" అంది. ఆ మాటలు విని "రామ ! రామ ! ఎంత మాట పిల్లిగా పుట్టటమే మహాపాపం

అనుకుంటుంటే," పక్షి పిల్లలను తినడం కూడానా ! "అహింస పరమో ధర్మః" అన్నారు. అంటే జీవహింస చేయకపోవడమే అన్ని ధర్మాలలోకెల్లా గొప్ప ధర్మం. ఇన్ని తెలిసిన నేను రెక్కలు రాని ఈ పక్షి పిల్లల్ని తింటనా ! వినడానికే నాకు కష్టంగా ఉంది. ఈ పాడు పొట్టను నింపుకోవలాంటే ఇంత పెద్ద అడవిలో ఏదో ఒకటి దొరక్కపోదు. నాలుగాకులు తిన్నా కడుపు నిండిపోతుంది అంది పిల్లి.

గద్దకు నమ్మకం కుదిరింది. పిల్లిని తన శిష్యునిగా అంగీకరించింది. నీకు నచ్చినప్పుడు నాదగ్గరకు రావచ్చు, వెళ్ళొచ్చు అని చెప్పింది. రోజూ పిల్లి, గ్రద్ద కలుసుకొనేవి, కబుర్లు చెప్పుకొనేవి. రెండూ మంచి స్నేహితులైపోయాయి. పక్షులు ఆహారం కోసం వెళ్ళిన సమయంలో పిల్లి చెట్టెక్కి ప్రతిరోజూ కొన్ని పక్షి పిల్లల్ని గొంతు కొరికి చంపి తిని, ఈకలు, ఎముకలు గ్రద్ద తొర్రలో వేసేది. కొన్ని రోజులకు పిల్లలు మాయమవుతున్నాయన్న సంగతి పక్షులు గమనించాయి. రెక్కలొచ్చి పిల్లలు ఎగిరిపోవడం లేదు. గూటిలో నుండి కిందపడే అవకాశంలేదు. మరెలా మాయమవుతున్నాయో అంతుచిక్కలేదు. పక్షులు పిల్లల కోసం వెతకడం ప్రారంభించాయి. ఇది గమనించిన పిల్లి చెట్టు దగ్గర ఉండడం మంచిదికాదని అక్కడి నుండి పారిపోయింది. వెతగ్గా వెతగ్గా పక్షులకు పిల్లల ఈకలు, ఎముకలు గుడ్డి గద్ద తొర్రలో కనిపించాయి. గద్దే తమ పిల్లలను చంపి తినేసిందని భావించాయి. ముసలిదానివని నీపై జాలిచూపి, ఆహారం పెడితే ఇదా ఫలితం అని కోపం తెచ్చుకున్నాయి. మూకుమ్మడిగా గద్దపై దాడిచేశాయి. ఏం జరుగుతుందో గద్దకు అర్థం కాలేదు. పారిపోవడానికి అవకాశం లేదు. ముసలిది కావడంతో కనీసం ప్రతిఘటించ లేకపోయింది. పక్షులు ముక్కులతో పొడిచి పొడిచి హింసించి చంపేశాయి.

పూర్వాపరాలు పరిశీలించకుండా దుష్టులతో సహవాసం చేయకూడదు. పరిచయం లేని పిల్లితో స్నేహం చేయడం వల్ల గద్ద ప్రాణాలు పోగొట్టుకుంది. మనకు తెలియని వారితో స్నేహం చేయకూడదని, అపరిచిత వ్యక్తులను నమ్మకూడదు అని ఈ కథ వలన తెలుస్తుంది.

**ప్రశ్నలు :**

(i) కథలో గుడ్డి గద్ద పేరు ?

(A) మార్జాలం (B) లఘుపతనకం

(C) జరద్గవం (D) దీర్ఘకర్ణం

(ii) నేను ఈ గంగలో నిత్యము స్నానం చేస్తూ, మాంసాహారాన్నే మానివేసి "చాంద్రాయణ వ్రతం" చేస్తున్నాను – అని అన్నదెవరు ?

(A) దీర్ఘకర్ణం (B) మార్జాలం

(C) చిత్రగ్రీవం (D) లఘుపతనకం

(iii) "అహింస పరమోధర్మః" అనగా అర్థం ఏమిటి ?

(A) జీవహింస చేయకపోవడమే అన్ని ధర్మాలలోకెల్లా గొప్ప ధర్మం.

(B) జీవహింస చేయడమే అన్ని ధర్మాలలోకెల్లా గొప్ప ధర్మం.

(C) జీవహింస చేయించడమే అన్ని ధర్మాలలోకెల్లా గొప్ప ధర్మం.

(D) జీవహింస మహాపాపం.

(iv) పక్షులు తమ పిల్లలను ఎవరు తినేశారని భావించాయి ?

(A) మార్జాలం (B) లఘుపతనకం

(C) జరద్గవం (D) దీర్ఘకర్ణం

(v) పక్షి పిల్లలను తిన్నదెవరు ?

(A) జరద్గవం (B) దీర్ఘ కర్ణం

(C) మార్జాలం (D) లఘుపతనకం

**లేదా (OR)**

సంప్రదాయవాదులు ఆయనను అమితంగా ఆరాధిస్తారు. సంప్రదాయ వ్యతిరేక భావజాలాన్ని ఇష్టపడేవారు ఆయన తాత్త్విక దృక్పథాన్ని నిరసిస్తారు. వెరసి, తెలుగు సాహిత్య చర్చలలో ఆయన పేరు అనివార్యంగా వినిపిస్తూనే ఉంటుంది. ఆయనే విశ్వనాథ సత్యనారాయణ. కవి సామ్రాట్, తొలి తెలుగు జ్ఞానపీఠ పురస్కార గ్రహీత. ప్రక్రియలన్నింటిలోనూ, ప్రజ్ఞాపాటవాల్ని ప్రదర్శించిన

ప్రతిభామూర్తి. కృష్ణాజిల్లా గుడివాడ తాలూకాలోని నందమూరులో ఒక బ్రాహ్మణ కుటుంబంలో విశ్వనాథ జన్మించారు. తండ్రి శోభనాద్రి గొప్ప దానశీలి. శివభక్తుడు. తండ్రి వ్యక్తిత్వంలోని దానదయా సుగుణాలు విశ్వనాథ వారిలో కనిపిస్తాయి. విశ్వనాథ తన పసి వయసులోనే కవితా రచన ఆరంభించారు. చిన్ననాడు అష్టకష్టాలు అనుభవించారు. అయినా తనలోని సాహితీ లతకు నిత్యం నీరుపోసి పెంచుకున్నారు. తొలుత కొడాలి అంజనేయులతో కలసి జంట కవితా సాధన చేశారు. ఈ నేపథ్యంలో హంపీక్షేత్రం వంటి రచనలు అంకురించాయి. వేయి పడగలు నవలా రచనతో ఆయన సాహితే జీవితం కొత్త మలుపు తిరిగింది. ఈ నవలకు ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు బహుమతి ప్రకటించారు. నర్తనశాల, అనార్కలి, వేనరాజు, తల్లికాని పిల్ల, త్రిశూలం మొదలైన నాటకాలను రచించారు. మాస్వామి అనే శతకాన్ని రచించారు. విశ్వనాథ నవలా రచనకు శ్రీకారం చుట్టారు. భావకవితా యుగంలో  కలం పట్టినవారంతా కవిత్వ రచనకే పరిమితమైతే కవిసామ్రాట్ విశ్వనాథ మాత్రం మరో అడుగు ముందుకేసారు. నవలను విస్మరించండంలో శ్రద్ధాశక్తులు చూపారు. ఏకవీర, వేయుపడగలు నవలలను రచించారు. ఇందులో వేయిపడగలు సుదీర్ఘ నవల. విష్ణుశర్మ, ఇంగ్లీసు చదువు అనే హాస్య, వ్యంగ్య నవలలు కూడా రాశారు. ఒక సాహితీవేత్తగా విశ్వనాథ విలక్షణత్వాన్ని ప్రత్యేకంగా పరిశీలించవలసిన అవసరం ఉంది. జాతి పదిలంగా కాపాడుకుంటున్న రామాయణ కావ్యాన్ని రామాయణ కల్పవృక్షంగా రచించారు. తెలుగులో ఇప్పటి వరకు వెలువడిన రామాయణాలలో విశ్వనాథ రచనకు ప్రత్యేక స్థానం ఉంది. తెలుగు సాహిత్య విమర్శకులలోనూ విశ్వనాథ వారికి అగ్రస్థానం ఉంది. తెలుగు సాహిత్య విమర్శను విపులంగా సమీక్షించిన ఆచార్య ఎస్.వి. రామారావు, ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం ఈ వాస్తవాన్ని పేర్కొన్నారు. కవ్యాత్మను పసిగట్టడంలో కవిసామ్రాట్ మహాదిట్ట. నన్నయగారి ప్రసన్నకథా కవితార్థముక్తి, అల్లసాని వాని అల్లిక జిగిబిగి, కాళిదాసుని యొక్క  అభిజ్ఞత, ఒకడు నాచన సోమన, కాళిదాస భవభూతులు, సాహిత్య సురభి మొదలైన

విమర్శనా గ్రంథాలను విశ్వనాథ రచించారు. ఇవేకాక గుప్తపాశుపతం, అమృతశర్మిష్ఠ మొదలైన సంస్కృత నాటకాలు, కావ్యానందం అనే లక్షణ గ్రంథాన్ని రచించారు. స్వాతంత్ర్యానంతర కాలపు భారతీయ భాషా సాహిత్యాలలో వి.ఆర్. ఖండేకర్ (మరాఠీ), ఉమాశంకర్ జోషి (గుజరాతి), కె.వి. పుట్టప్ప (కన్నడం), శంకర్ కురుప్ (మళయాళం), మహాదేవి వర్మ (హిందీ), తారాశంకర్ బందోపాధ్యాయ (బెంగాలి) వంటి పలువురు శిఖర సమానులు కనిపిస్తారు. ఈ వరుసలో ముందుగా చేర్చదగిన సారస్వత విరాణ్మూర్తి విశ్వనాథ సత్యనారాయణ. విశ్వనాథ ఏటి వెల్లువలో పరుగులు తీయలేదు. సాహిత్య భావజాల పరంగా ఏటికి ఎదురీదారు. మార్క్సిస్టు ఆలోచనలే ప్రపంచానికి వెలుగునిస్తాయని అందరూ అనుకుంటున్న దశలో భారతీయ చింతనామృతాన్ని అందించారు విశ్వనాథ. వడలి మందేశ్వరరావు, కోవెల సంపత్ కుమార్, ముదిగొండ వీరభద్రయ్య, జి.వి. సుబ్రహ్మణ్యం, పేరాల భరత్ శర్మ, ముదివేడు ప్రభాకరరావు, తుమ్మపూడి కోటేశ్వరరావు, ఆర్.ఎస్ సుదర్శనం, కేతవరపు రామశాస్త్రి వంటి పలువురు విద్వాంసులు విశ్వనాథ సాహిత్యాన్ని వివరంగా విశ్లేషించారు. ఆయన రచనలపై పలు విశ్వావిద్యాలయాలు పరిశోధనలు చేశాయి. ఇంకా పలు పరిశోధనలు జరుగుతున్నాయి. ఎందరో ఆధునిక రచయితలు విశ్వనాథ చూపిన మార్గంలో రచనలు చేశారు. తన రచనలతో ప్రజ్ఞాపాటవాలతో కవి సామ్రాట్ ఆరుద్ర తెలుగు సాహితీ లోకంలో సుస్థిర స్థానాన్ని సంపాదించి అజరామరులయ్యారు.

**ప్రశ్నలు :**

(i) విశ్వనాథ సత్యనారాయణ రచించిన లక్షణ గ్రంథం పేరు ఏమిటి ?

(A) కావ్యానందం (B) ఏకవీర

(C) వేయిపడగలు (D) అమృతశర్మిష్ఠ

(ii) విశ్వనాథ సత్యనారాయణ తండ్రి పేరేమిటి ?

(A) వీరభద్రం (B) సుబ్రహ్మణ్యం

(C) శోభనాద్రి (D) రామశాస్త్రి

(iii) ఆంధ్ర విశ్వవిద్యాయలయం వారు బహుమతి ప్రకటించిన విశ్వనాథ సత్యనారాయణ గారి నవల పేరేమిటి ?

(A) రామాయణ కల్పవృక్షం (B) సాహిత్య సురభి

(C) గుప్తపాశుపతం (D) వేయిపడగలు

(iv) తొలి తెలుగు జ్ఞానపీఠ పురస్కార గ్రహీత ఎవరు ?

(A) విశ్వనాథ సత్యనారాయణ (B) డా. సి. నారాయణ రెడ్డి

(C) రావూరి భరద్వాజ (D) కొడాలి ఆంజనేయులు

(v) విశ్వనాథ రచించిన శతకం పేరేమిటి ?

(A) త్రిశూలం (B) మాస్వామి

(C) నర్తనశాల (D) వేనరాజు

## విభాగం – 'బి' (Section – B)

2. క్రింది విషయాన్ని వివరిస్తూ, మిత్రుడుకి లేఖ రాయండి. **1 × 5 = 5**

'ఢిల్లీ' లోని వసంత్‌కుంజ్‌లో నివసిస్తున్న మాధవ్, "తాను ఇటీవల సందర్శించిన ఒక చారిత్రక ప్రదేశాన్ని గురించి వివరిస్తూ" 'కర్నూలు' లోని శాంతినగర్‌లో నివసిస్తున్న తన మిత్రుడు 'శేఖర్'కు రాసినట్లుగా లేఖ రాయండి.

**లేదా (OR)**

"రక్తదాన ఆవశ్యకతను గురించి వివరిస్తూ" పత్రికా సంపాదకునికి లేఖ రాయండి.

3. కింది వానిలో ఏదైనా **ఒక అంశమును** గురించి సుమారు **200** పదాలకు మించకుండా వ్యాసం రాయండి. **1 × 8 = 8**

(i) విద్యార్థులు – సంఘ సేవ

(ii) అతివృష్టి – అనావృష్టి

(iii) వన సంరక్షణ

(iv) గ్రంథాలయాలు

## విభాగము – 'సి' (Section – C) **4 × 1 = 4**

4. సంధులకు చెందిన కింది వానిలో **నాలుగు** ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించి రాయండి.

(i) "పడ్వాదులు పరమగునపుడు మువర్ణమునకు లోప పూర్ణబిందువులు విభాషగనగు" ఈ సూత్రం ఏ సంధికి చెందింది ?

(A) పుంప్వాదేశ సంధి (B) త్రిక సంధి

(C) పడ్వాడి సంధి (D) రుగాగమ సంధి

(ii) "త్రికములనగా" నేమి ?

(A) ఏ, ఓ, ఆర్ లు (B) ఆ, ఈ, ఏ లు

(C) అ, ఇ, ఎ లు (D) య, వ, ర లు

(iii) 'కలకుటమ్ము' ఈ పదం ఏ సంధికి చెందింది ?

(A) రుగాగమ సంధి (B) పడ్వాది సంధి

(C) టుగాగమ సంధి (D) పుంప్వాదేశ సంధి

(iv) కింది వానిలో గసడదవాదేశ సంధికి చెందిన సూత్రం ఏది ?

(A) "కర్మధారయంబులందు ఉత్తునకచ్చు పరమగునపుడు టుగాగమంబగు"

(B) "కర్మధారయములందు 'ము' వర్ణకమునకు పుం, పులగు"

(C) "త్రికంబు మీది అసంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబుగానగు"

(D) "ప్రథమ మీది పరుషములకు గసడదవలు బహుళముగానగు"

(v) "అక్కన్య" – ఇది ఏ సంధి ?

(A) టుగాగమ సంధి (B) రుగాగమ సంధి

(C) గసడదవా దేశ సంధి (D) త్రిక సంధి

5. ఛందస్సుకు చెందిన కింది వానిలో **నాలుగు** ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **4 × 1 = 4**

"పట్టుగ నీశ్వరుండు తన పాలిట నుండి పుడిచ్చిన నంతలో"

(i) పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందింది ?

(A) మత్తేభం (B) శార్దూలం

(C) ఉత్పలమాల (D) చంపకమాల

(ii) పై పద్యపాదం లోని గణాలు ఏవి ?

(A) భ, ర, న, భ, భ, ర, వ (B) న, జ, భ, జ, జ, జ, ర

(C) మ, స, జ, స, త, త, గ (D) స, భ, ర, న, మ, య, వ

(iii) పై పద్యపాదంలో మూడక్షరాల గణాలు ఎన్ని ?

(A) 5 (B) 6

(C) 7 (D) 8

(iv) పై పద్యపాదంలో యతిమైత్రి ఎన్నవ అక్షరం ?

(A) 10 వ అక్షరం (B) 11 వ అక్షరం

(C) 13 వ అక్షరం (D) 14 వ అక్షరం

(v) పై పద్యపాదంలో గల మొత్తం అక్షరాలు ఎన్ని ?

(A) 18 అక్షరాలు (B) 19 అక్షరాలు

(C) 20 అక్షరాలు (D) 21 అక్షరాలు

6. కింది వానిలో **రెండు** ప్రశ్నలకు, సరైన జవాబులను గుర్తించి రాయండి. **2 × 1 = 2**

(i) సమాసంలోని మొదటి పదం సంఖ్యావాచకమైతే అది ఏ సమాసం ?

(A) ద్విగు సమాసం (B) ద్వంద్వ సమాసం

(C) బహువ్రీహి సమాసం (D) రూపక సమాసం

(ii) "అన్నదమ్ములు" ఈ పదం ఏ సమాసంకు చెందింది ?

(A) ద్విగు సమాసం (B) ద్వంద్వ సమాసం

(C) రూపక సమాసం (D) బహువ్రీహి సమాసం

(iii) 'విద్యాధనము' ఈ పదం ఏ సమాసానికి చెందిన ఉదాహరణ ?

(A) బహువ్రీహి సమాసం (B) రూపక సమాసం

(C) ద్విగు సమాసం (D) ద్వంద్వ సమాసం

7. కింది వానిలో **రెండు** ప్రశ్నలకు, సరైన జవాబులను గుర్తించి, రాయండి. **2 × 1 = 2**

(i) "ఓ కృష్ణా ! నీ కీర్తి హంసవలె ఆకాశగంగ యందు మునుగు చున్నది"

ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.

(A) ఉపమాలంకారం (B) అతిశయోక్తి అలంకారం

(C) అర్థాంతరన్యాసాలంకారం (D) క్రమాలంకారం

(ii) "ఒక వస్తువు యదార్థ స్థితిని మించి వర్ణించుటను" ఏ అలంకారం అంటారు ?

(A) క్రమాలంకారం (B) అతిశయోక్తి అలంకారం

(C) ఉపమాలంకారం (D) అర్థాంతరన్యాసాలంకారం

(iii) "యథా సంఖ్యాలంకారానికి" మరొక పేరు ?

(A) అతిశయోక్తి అలంకారం (B) క్రమాలంకారం

(C) అర్థాంతరన్యాసాలంకారం (D) ఉపమాలంకారం

8. కింది జాతీయాలలో **రెండిండికి** అర్థములు రాసి, సొంత వాక్య ప్రయోగం చేయండి. **2 × 2 = 4**

(i) తామర తంపర (ii) ఆణిముత్యం

(iii) అడుగున పడిపోవు (iv) అందెవేసిన చేయి

9. కింది వాటిలో **రెండు** సామెతలకు అర్థాలు రాయండి. **2 × 1 = 2**

(i) ఎంత చెట్టుకు అంత గాలి (ii) ఎద్దు పుండు కాకికి ముద్దా !

(iii) ఎక్కడ వేసిన గొంగళి అక్కడే (iv) పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం

10. కింది పదాలలో **రెండింటికి** సరైన పర్యాయ పదాలను ఎన్నుకొని రాయండి. **2 × 1 = 2**

(i) 'పసిడి'

(A) ఇత్తడి, కంచు (B) వెండి, రాగి

(C) స్వర్ణము, పైడి (D) పాత్ర, గిన్నె

(ii) 'ముఖం'

(A) తల, శిరస్సు (B) నోరు, ఆస్యము

(C) వదనము, ఆననము (D) హస్తము, చేయి

(iii) 'తరువు'

(A) వృక్షము, చెట్టు (B) బిలం, కలుగు

(C) భూమి, నేల (D) గిరి, అద్రి

## విభాగము – 'డి' (Section – D)

11. కింది వానిలో **ఒక** ప్రశ్నకు జవాబు రాయండి. **1 × 2 = 2**

(i) జానపదుడు తన పట్టణం మిత్రుణ్ణి పల్లెటూరుకు ఎందుకు రమ్మని ఆహ్వానించాడు ?

(ii) "సామాన్యంగా చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపు దొరకదు" దీంతో మీరు ఏకభవిస్తారా ? ఎందుకు ?

12. కింది వానిలో **ఒక** ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి. **1 × 4 = 4**

(i) "చరిత్ర నిర్మాతలు" గా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి గల కారణాలను వివరించండి.

(ii) 'గోరంత దీపాలు' కథానికలోని వృద్ధుని పాత్ర స్వభావాన్ని గొప్పదనాన్ని సొంత మాటల్లో రాయండి.

13. కింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. **2 × 3 = 6**

(i) దేనికైమైనను నిమిత్తము లేక మానదు.

(ii) వరిచేలో నీరు పడ్డది, నీవు రావాలి.

(iii) సామాన్యంగా చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపు దొరకదు.

(iv) అవును బాబూ ! నిజంగా అతడు అదృష్టవంతుడే !

14 కింది పద్యాలలో **ఒకదానికి** ప్రతిపదార్థము రాయండి. **1 × 7 = 7**

(i) “శివరాజంతట మేల్మసుంగుదెరలో స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామిని బోలు నాయవన కాంతారత్నమున్ భక్తి గౌ
రవముల్ వాఱగ జూచి పల్కె వనితారత్నంబులీ భవ్య హైం
దవ భూజంగము పుణ్యదేవతలు, మాతా ! తప్పు సైరింపుమీ !”

(ii) ఉరుగుణవంతుడొడ్లు తన కొండపకారము సేయునప్పుడుం
బరహితమే మొనర్చునొక పట్టున నైనను గొడుజేయగా
నెఱుగడు, నిక్కమేకదయదెట్లన గవ్వము బట్టి మెంతయున్
దరువగ జొచ్చినం బెరుగు తాలిమినీయదెవెన్న భాస్కరా !

15. కింది వానిలో **ఒక** ప్రశ్నకు జవాబు రాయండి. **1 × 4 = 4**

(i) ‘మాతృభావన’ పాఠం ఆధారంగా శివాజీ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.

(ii) “మాణిక్యవీణ” కవితా సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

16. కింది వానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. **2 × 3 = 6**

(i) ఏ హైందవుడైన నీగతి నమర్యాదన్ బ్రవర్తించునే.

(ii) బలిమందిరంబు వాకిలియొ యనగన్.

(iii) చక్కని నొక్కులతో చిక్కని పదాలు పాడుకొన్నాడు.

(iv) యున్నయూరు గన్నతల్లియు నొక్క రూపన్న రీతి.

17. కింది వానిలో **రెండు** ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలును రాయండి. **2 × 4 = 8**

(i) వాల్మీకి రామాయణ రచనకు శ్రీకారం చుట్టిన విధానం గురించి తెలపండి.

(ii) రామయణ యుద్ధాన్ని గురించి రాయండి.

(iii) రామ లక్ష్మణులు సీతను అన్వేషిస్తూ పంపా సరస్సు తీరానికి చేరిన వృత్తాంతాన్ని రాయండి.

(iv) "భరతుని పాదుకా పట్టాభిషేకం" గురించి రాయండి.